ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించిన మాజీ సర్పంచ్

పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి

ఆలేరురూరల్, జూన్ 24 : జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి ఇటీవల కేసీఆర్ పామ్‌హౌస్‌లో కాలుజారి కిందపడి యశోద దవాఖానలో చికిత్స పొందారు. అనంతరం హైదరాబాద్‌లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న రాజేశ్వర్‌రెడ్డిని మంగళవారం మండలంలోని కొలనుపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

వరుణ దేవా.. కరుణించరావా..

రాజాపేట, జూన్ 24 : వానలు కురవాలని మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో మహిళలు బతుకమ్మ ఆడిపాడారు. ఈ సందర్భంగా వానమ్మ వానమ్మా.. ఒక్కసారన్న వచ్చి పోవమ్మా.. అంటూ పాటలు పాడుతూ వరుణ దేవుడిని వేడుకున్నారు.

యాదగిరిగుట్టలో బీసీ కమిషన్ చైర్మన్

బీసీ కమిషన్ చైర్మన్‌కు ప్రసాదం అందజేస్తున్న ఏఈవో గజవెల్లి రమేశ్‌బాబు

యాదగిరిగుట్ట, జూన్ 14: గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం స్వామివారి కొండకు చేరుకున్న ఆయన స్వయంభూ పంచనారసింహస్వామికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. వేద పండితులు, అర్చకులు వారికి వేదాశీర్వచనం చేయగా ఆలయ ఏఈవో స్వామివారి చిత్రపటంతోపాటు ప్రసాదాన్ని అందజేశారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణ

రాజాపేట, జూన్ 24 : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమణ అన్నారు. మంగళవారం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాముకుంట అంగన్ వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా మాదక ద్రవ్యాల బారిన పడి నట్లయితే వాటి నుంచి కాపాడటానికి టోల్ ఫ్రీ నెంబర్ 14446 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చందా రమేశ్, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
1. APE AUTO BS VI - 2022, TS29TB2503,
2. APE CITY DIESEL BS6- PH2-2024 TG05T6632
Cell No. 7337351819
D No.797, 1st Floor, Bharath Reddy Complex, Opp: MRO Office, Main Road, Kodad-508206

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

మోత్కూరు పట్టణంలోని రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో ప్రధాన రోడ్డు పక్కన చెత్త కుప్పలో పడేసిన హరితహారం అవెన్యూ ప్లాంటేషన్ సూచిక బోర్డులు

పల్లె ప్రకృతి వనాలకు ఆలనాపాలన కరువు

బీఆర్ఎస్ హయాంలో వార్డుకో పల్లె ప్రకృతి వనం

చెత్త కుప్పల్లో హరితహారం సూచిక బోర్డులు

ఎండిపోతున్నమొక్కలు.. కోట్ల నిధులు మట్టిపాలు..

మోత్కూరు, జూన్ 24: రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణతో పర్యావరణం కోసం రూ.కోట్ల నిధులు ఖర్చు చేస్తుంది. ప్రభుత్వాలు మారిన లక్ష్యం మాత్రం ఒక్కటే. పర్యావరణ పరిరక్షణకోసం మొక్కలు పెంచడం. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడం వల్ల ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నేరవేరడం లేదన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికే వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో రహదారులకు ఇరువైపుల నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వార్డుకో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. ఇప్పుడు వాటి ఆలనాపాలనా చూసేవారే కరువయ్యారు. కాగా రహదారులకు ఇరువైపుల మొక్కలు నాటారు. వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మున్సిపాలిటీ పరిధిలోని పలు రహదారుల్లో హరితహారం అవెన్యూ ప్లాంటేషన్ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఇప్పుడు మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడం వల్ల అవి చెత్త కుప్పల్లో దర్శనమిస్తున్నాయి. మున్సిపల్ కేంద్రంలోని రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారి వెంట స్మైల్ వెంచర్ ఆర్చ్ వద్ద ఉన్న చెత్త కుప్పల్లో ఈ బోర్డులు పడి ఉండటాన్ని చూసిన పలువురు మున్సిపల్ అధికారుల తీరును విమర్శిస్తున్నారు. మున్సిపల్ అధికారుల వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నిత్యం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో అవగాహన సమావేశాలను నిర్వహిస్తున్నారు. కానీ ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మున్సిపల్ నిధులు కేటాయించి చేసిన సామాగ్రిని అధికారులు తమ కేమీ పట్టనట్లు వ్యవహరించి నిర్లక్ష్యం ప్రదర్శించడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకుని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

ఇరాన్‌పై అమెరికా దాడులు హేయమైన చర్య

ఆలేరు టౌన్, జూన్ 24 : ఇరాన్‌పై అమెరికా దాడులు చేయడం హేయమైన చర్య అని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి , సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ ఆరోపించారు. ఇరాన్‌పై అమెరికా దాడులను నిరసిస్తూ ఆలేరు పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీతో పాటు వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి అమెరికా, ఇజ్రాయిల్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదామన్నారు. అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ దాడులు పరోక్షంగా , ప్రత్యక్షంగా రోజురోజూకు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఈ దాడులు అణ్వాయుధ, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరుగుతున్నాయని చెప్పారు. ఇరాన్‌పై దాడులను వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లేపు అడివయ్య, పద్మసుదర్శన్, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, సిద్ధేశ్వర్, కొమురయ్య, మంకయ్య, బాలమల్లేశ్, సత్యనారాయణ, రమేశ్,అంజిరెడ్డి, రాములు పాల్గొన్నారు.

ఆ టీచర్ అందరికీ ఆదర్శం

రాజాపేట, జూన్ 24 : ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో మెరుగైన బోధన అందుతుందనే నమ్మకం పెంచేందుకు ఉపాధ్యాయురాలు తమ ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచింది. సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న చిలువేరు సుప్రియ తమ ఇద్దరు కవల పిల్లలు విశాల్, వివేక్ మండలంలోని రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతిలో చేర్పించారు. భువనగిరిలో ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి వరకు చదివినప్పటికీ ప్రభుత్వ బడుల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా మెరుగైన బోధన అందిస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయురాలు సుప్రియ రమేశ్ దంపతులను ఎంఈఓ చందా రమేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోజ్ కుమార్ అభినందించారు.

రఘునాథపురం ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో తమ పిల్లలను జాయిన్ చేస్తున్న ఉపాధ్యాయురాలు సుప్రియ

రక్తదానం చేస్తున్న యువకులు

రక్తదానంలో యువత ముందుండాలి

అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి అర్బన్, జూన్ 24: రక్తదానం చేయడంలో యువత ముందుండాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి సెంట్రల్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ఓ హోటల్లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడంతో మరొకరి ప్రాణం నిలబడుతుందన్నారు. ప్రమాదాలకు గురైన వారికి రక్తం సరైన సమయంలో అందకపోవడంతో ప్రాణాలు కోల్పోతున్నారని, యువత ముందుండి రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బాలాజీ, డివిజన్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఉపేందర్, సభ్యులు కొండల్‌రెడ్డి, ఎస్ఎన్.చారి, జ్ఞానప్రకాశ్‌రెడ్డి, బాలయ్య, నర్సింగరావు, రఘుబాబు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న విదేశీ జర్నలిస్టులు, పబ్లిక్ రిలేషన్స్ అధికారులు

చేనేత కళా నైపుణ్యం అద్భుతం

భూదాన్‌పోచంపల్లి, జూన్ 24 : చేనేత కళాకారుల నైపుణ్యం అద్భుతమని విదేశీ జర్నలిస్టులు, పబ్లిక్ రిలేషన్స్ అధికారుల బృందం కొనియాడింది. మంగళవారం భూదాన్‌పోచంపల్లిలో 15 దేశాలకు చెందిన 50 మంది ప్రతినిధుల బృందం సందర్శించారు. టూరిజం పార్క్, చేనేత సహకార సంఘంలో చేనేత ఇక్కత్ పట్టు చీరలను వారు పరిశీలించారు. టూరిజం పార్క్‌లో చేనేత మగ్గాలపై వస్త్రాల తయారీ, చిటికి కట్టడం, రంగుల అద్దకం తదితర ప్రక్రియలను పరిశీలించారు. ఇక్కత్ డిజైన్లను చూసి కళాకారుల నైపుణ్యాన్ని ప్రదర్శించారు. స్టడీ టూర్‌లో భాగంగా ఇక్కత్ ప్రసిద్ధి చెందిన పోచంపల్లికి క్షేత్ర పర్యటన నిమిత్తం విచ్చేసినట్లు తెలిపారు. పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ఖండాంతర ఖ్యాతి చెందాయని, చేనేత వస్త్రాలకు మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, తజకిస్తాన్, ఇథియోపియా, కెన్యా, సౌత్ సూడాన్, నేషీల్స్, మోజంబియా, ఉగాండా, తునిసీయ, సీరియో, లెసోతో, ట్రయినిండాడ్, టామ్‌బాగో దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ నెల 16 నుంచి 28 వ తేదీ వరకు పర్యటించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జోలిశాఖ డీవో రాజేందర్‌రెడ్డి, చేనేత సహకార సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నీళ్ల బిందెలతో చుట్టుకాముడు

ఆత్మకూరు (ఎం), జూన్ 24 : కార్తెలు వెళ్లిపోతున్నా వానలు కురవకపోవడంతో రైతులతో పాటు ప్రజలందరూ వానల కోసం ఎదురుచూస్తున్నారు. సమృద్ధిగా వానలు కురవాలని మంగళవారం మండల కేంద్రంలో మహిళలు నీటి బిందెలతో చుట్టు కాముడు ఆడుతూ పాటలు పాడారు.

ప్రభుత్వ భూమిలో గుడిసెల తొలగింపు



జలాల్‌పూర్‌లో గుడిసెలను తొలగించిన పోలీసులు

భూదాన్‌పోచంపల్లి, జూన్ 24 : జలాల్ పూర్ గ్రామం 80 సర్వే నెంబర్లలో నిరుపేదలు వేసిన గుడిసెలను పోలీసులు తొలగించారు. జలాపూర్ గ్రామ పరిధిలోని బాలాజీ వెంచర్, కరెంట్ సబ్ స్టేషన్ పక్కనే ఉన్న వీధిలో భారీ కేడ్లను ఏర్పాటు చేశారు. సంఘటన ప్రదేశంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సంఘటన ప్రదేశానికి గ్రామస్తులు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం నిరుపేదలు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఎస్సై కంచర్ల భాస్కర్‌రెడ్డి, ఏస్సై సైదిరెడ్డి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యాద్రి హుండీ ఆదాయం రూ.12,82,858

హుండీ లెక్కిస్తున్న సిబ్బంది, అర్చకులు, భక్తులు

వలిగొండ, జూన్ 30: వెంకటాపురం గ్రామ పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ. 12, 82,858 సమకూరిందని దేవస్థానం ఈవో మోహన్ బాబు మంగళవారం తెలిపారు. ఈవో మాట్లాడుతూ దేవస్థానం కొండపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో 3 నెలల కాలంలో భక్తులు సమర్పించిన కానులు లెక్కించగా రూ.12 లక్షలా 82 వేల 858, నిత్యాన్నదానం 3,026, వేంకటేశ్వర స్వామి కళ్యాణ సందర్భంగా భక్తులు సమర్పించిన కానులు 24,6,44 రూపాయలు సమకూరిందని తెలిపారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి నరేశ్‌రెడ్డి, దేవాదాయ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

డయల్ 100కు ఫోన్ చేయాలి

బీబీనగర్, జూన్ 24 : మహిళలు జాగ్రతలు పాటించి ధైర్యంగా ముందుకు సాగాలని ఏహెచ్‌టీయూ ఎస్సైలు వెంకట శ్రీను, రాములు నాయక్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలతో పాటు మండల పరిధిలో బాల కార్మికులు, నిర్బంధ కార్మికులు, బాలికలు మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్, టీ సేఫ్ అప్లికేషన్, రోడ్డు భద్రత, డ్రగ్స్, ఈవ్ టీజింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళలు ఒంటరిగా ఆటోలు, బస్సుల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇంద్రజ్యోతి, కానిస్టేబుల్ లలిత పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మోత్కూరు, జూన్ 24: మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మున్సిపల్ వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ శ్రవణ్‌కుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

బీబీనగర్, జూన్ 24 : పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. సీఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెద్ద చెరువు నీటిలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైందని మృతుడు వయస్సు (40) ఉంటుందని రెండు రోజుల క్రితం చెరువులో పడి మృతి చెంది ఉంటాడన్నారు. మృతుడు లైట్ గ్రీన్ కలర్ షర్ట్ దానిపై ఆర్ఆర్ఆర్ అని రాసి ఉందని, బ్లాక్ కలర్ పాంట్ దరించి ఉన్నాడన్నారు. మృతుడి వివరాలు తెలిస్తే స్థానిక పోలీస్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వలిగొండ, జూన్ 24: రైతుల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు భరోసా సంబరాలల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను పంపిణీ చేసి రైతుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం రైతులతో ప్రభుత్వం నిర్వహించిన వీసీ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు గోపాల్, వెంకటేశ్వర్‌రావు, మార్కెట్ చైర్మన్ భీమానాయక్, మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.